కర్నూలు | నంద్యాల
వార్త
24 ఫిబ్రవరి 2026 మంగళవారం పేజీలు 4

# సంతృప్తి చెందేలా.. సమస్యలను పరిష్కరించాలి

**: పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోపు నాణ్యతతో పరిష్కరించాలి**

**: రీఓపెన్‌లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి**

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** అర్జీదారులు సంతృప్తి చెందేలా వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి అర్జీని నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. ఏ ఒక్క అర్జీ కూడా ఎస్ఎల్ఏ గడువు దాటకూడదని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సంబంధిత అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్జీపై ఇచ్చే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్‌తో పాటు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన వినతులను కూడా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ వేధింపులకు.. వ్యక్తి మృతి..!

**: మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**

**మైక్రో ఫైనాన్స్ సంస్థల మితిమీరిన వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. అప్పు తీరినా, వడ్డీ పేరుతో వేధించడంతో మనస్తాపం చెంది ఆత్మకూరు పట్టణంలో అర్బన్ కాలనీకి చెందిన రమణ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో చోటుచేసుకుంది.**

**ఆత్మకూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కార్పెంటర్ తెలుగు రమణ (48) మృతి చెందిన సంఘటన సోమవారం పట్టణంలో సంచలనంగా మారింది తన.అల్లుడు గతంలో ఒక మైక్రో ఫైనాన్స్ సంస్థ నుండి 10 లక్షల అప్పు తీసుకున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, ఇప్పటి వరకు అసలు మరియు వడ్డీ కలిపి మొత్తం ..13 లక్షలు చెల్లించారు. అయినప్పటికీ, సదరు ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు వడ్డీ పేరుతో మరో 50 లక్షలు చెల్లించాలని రమణపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఫైనాన్స్ నిర్వాహకుల వేధింపులు భరించలేక రమణ తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నివాళులు అర్పించారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నేనుంటానని భరోసా కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తీసుకున్న అప్పు కంటే ఎక్కువే చెల్లించినా, అదనపు వడ్డీ కావాలంటూ వేధించి తెలుగు రమణ మరణానికి కారణమైన ఫైనాన్స్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే అక్రమంగా వడ్డీలు వసూలు చేస్తూ ప్రాణాలు తీస్తున్న ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన కోరారు

# ప్రశాంతంగా.. ఇంటర్ పరీక్షలు

**● మొదటిరోజు 823మంది గైర్హాజరు**

**రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అన్ని ప్రాంతాల్లో ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభమయ్యాయి. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 75కేంద్రాలలో సోమవారం ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతి నిరాకరణ ఉన్న నిబంధనతో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి గంట ముందుగానే పరీక్షా కేంద్రంలోకి చేరుకున్నారు. ఉదయం 8గంటలకు వివిధ కళాశాలలో విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు.**

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త :** జిల్లావ్యాప్తంగా 26,925 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 26,102మంది విద్యార్థులు పరీక్ష రాయగా 823మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ బోర్డు అధికారి లాలప్ప తెలిపారు. ఉదయం 8గంటల నుంచి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు కాగా అధికారుల ఆదేశాల మేరకు పరీక్ష ముగిసే సమయం వరకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను నిర్వాహకులు మూసి వేశారు. మొదటిరోజు ప్రశాంతంగా పరీక్ష ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. పరీక్ష కేంద్రాల వద్దకు ప్రైవేటు యాజమాన్యాలు తమ విద్యార్థులను బస్సులో పంపారు. పరీక్ష అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తమ చరవాణి ద్వారా సెల్ఫీలు దిగారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ బోర్డు అధికారులు పరీక్షకు సంబంధించి ఏర్పాట్లు ఎవరు ముందుగానే పూర్తి చేయడంతో ఎలాంటి చిన్నపాటి ఘటనలు చోటు చేసుకోలేదు. నగరంలోని పలు పరీక్షా కేంద్రాల వద్ద చిన్నపాటి ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ నందు మహిళా ప్రిన్సిపల్ కట్టెను చేతబూని అందరిని హెచ్చరిస్తూ తిరగడంతో

కొంతసేపు వివాదం నెలకొంది. పరీక్షా కేంద్రం వద్ద ప్రిన్సిపల్ కట్టెతో అజమాయిషీ చేయడం ఎంతవరకు సమంజనం అంటూ తల్లిదండ్రులు పెదవి విరిచారు.

## బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోండి

**: మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలందరూ బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్ స్కీమ్స్‌ను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్ లేకుండా నిర్మించిన బిల్డింగులు, అక్రమ లేఅవుట్లు ఇప్పుడు క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. బి.పి.ఎస్‌కు మార్చి 11వ తేదీ వరకు, ఎల్.ఆర్.ఎస్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. గడువు ముగిసిన తర్వాత అక్రమంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అప్పుడు తనను సంప్రదించినప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి ఉంటుంది. కావున ఎవరివైతే అక్రమ లే అవుట్లు, బిల్డింగులు ఉన్నాయో వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లి ఈ స్కీమ్స్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని ఆయన ప్రజలకు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.

## అధికారుల పర్యవేక్షణా లోపం..!

**: కస్తూరీబా పాఠశాల భవన నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు**

**జూపాడుబంగ్లా,ఫిబ్రవరి 23 , ప్రభాతవార్త :** ప్రభుత్వం పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్లు ఖర్చు చేసు ్తంది. పది కాలలపాటు పదిలంగా ఉండాలి ్సన నిర్మాణాలు మణాళ్ల ముచ్చటగా మిగిలిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం వెరసి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో కస్తూరీ బాలికల పాఠశాల విద్యార్థినీల సౌకర్యార్థం రూ.2.55 కోట్లతో డార్మెటరీ భవనాలు, రూ.69.30 లక్షలతో మూడు ల్యాబ్ గదుల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం ఒకెత్తైతే, పనులను ఎంతో నాణ్యతతో చేయించాల్సిన అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే పర్సంటేజీలకు కక్కుర్తి పడుతూ నాణ్యతను గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. దీంతో కోట్లాది రూపాయల అభివ ృద్ధి పనులు నాసిరకంగా సాగుతున్నాయని పలు విమర్శలున్నాయి. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కాంట్రాక్టర్లతో చెలిమి చేయడంతో కాంట్రాకర్లు పైపై మెరుగులు దిద్దూతూ నిధులు కాజేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. నిబంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా నాణ్యత లేని పనులు చేస్తూన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కస్తూరీ భా పాఠశాల వద్ద నిర్మిస్తున్న భవనాలను నాణ్యత ప్రమాణాలు పాట్టించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# బాధితులకు.. న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 122 వినతులు**

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో మొత్తం 122 ఫిర్యాదులు స్వీకరించబడినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే స్పందించి సమస్యలను

పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత కేసులపై తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసు శాఖ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు రామకృష్ణ, విజయలక్ష్మి, మస్తాన్ వలి పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక.. కౌలు రైతు ఆత్మహత్య..!

**రైతులకు వ్యవసాయ సాగు కష్టసాధ్యంగా మారుతుంది. వ్యవసాయం కోసం పెట్టిన పెట్టుబడులు రాక అన్నదాతలు అలసిపోతున్నారు. దుక్కి నుండి పంట పండించిన పంటను విక్రయం వరకు రైతులకు కష్టాలు తప్పడం లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక మనస్థాపం చెంది రైతులు బలన్మరణాలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ సాగు కోసం చేసిన అప్పుల బాధతో మనస్థాపన చెంది కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్యాపిలి మండలంలో సోమవారం చోటుచేసుకుంది.**

**ప్యాపిలి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూరుగుల గ్రామానికి చెందిన కొక్కంటి రామకృష్ణ (54) అనే రైతు అప్పులతో మనస్థాపన చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు రమేష్ బాబు తెలిపారు.పది ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకొని 10 లక్షల రూపాయల పెట్టుబడితో వ్యవసాయం చేశారని పేర్కొన్నారు.వర్షా బావ పరిస్థితుల వల్ల పంట చేతికి రాకపోవడంతో తీసుకున్న అప్పులను ఎలా తీర్చాలో తెలియక మనస్థాపంతో పొలంలోనే పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు వివరించారు. మృతునికి రామకృష్ణకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాచర్ల ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు..

# అంగరంగ వైభవంగా.. గంజహళ్లి ఉరుసు..!

**- 2లక్షల మందికి పైగానే ఉరుసులో పాల్గొన్నా భక్తులు**

**గోనెగండ్ల ఫిబ్రవరి,23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన మహత్మ బడేసాహెబ్ ఉరుసు మహోత్సవం సోమవారం అంగరంగవైభవంగా కన్నుల పండుగ సాగింది.ఉరుసు సందర్భంగా ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.దాదాపు 2లక్షల మందికి పైగానే ఉరుసు కార్యక్రమానికి భక్తులు హాజరయ్యరని నిర్వాహకులు తెలుపుతున్నారు.పలు రాజకీయ పార్ ్టల నాయకులు స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్వామివారి మునిమనవళ్లు దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు,ఫీఠాధిపతి చిన్న ముద్దుగోలుస్వామి,ఫీఠాధిపతి

షేక్ మహబుబ్ బాషా తెలిపారు.

**– ఆకట్టుకున్న మట్టిగాజుల,బొమ్మల దుకాణాలు :** ఉరుసులో మహిళలను,పిల్లలను,మట్టిగాజుల అంగళ్లు, బొమ్మల అంగళ్లు అకట్టుకున్నాయి.స్వామి వారి దర్శనం అనంతరం అంగళ్ల దగ్గరే మహిళలు పెద్ద ఎత్తున గుమి గూడి గాజులను,బొమ్మలను కొన్నారు.గ్రామీణా ప్రాంతాల్లో జాతరలు,ఉరుసులు అంటే జనంలో ఎంతో క్రేజి ఉంటుంది.అందుచేత యువకులు,పిల్లలు,పెద్ద ఎత్తున ఉరుసు కార్యక్రమానికి హాజరయ్యారు.అలాగే రంగు రాట్నాలు కూడా పిల్లలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**గట్టి పోలీస్ బందోబస్తు :** ఉరుసులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గోనెగండ్ల సీఐ చంద్రబాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు 5మంది సీఐలు.8మంది ఎస్ఐలు,ఏఎస్ఐ,26 మంది హెడ్‌కానిష్టేబుల్స్,56 మంది పీసీలు,హెచ్‌జీ 51తో బందోబస్తు నిర్వహించారు. ఆర్‌టీసీ బస్సులు,ఆటోలు,ట్రాక్టర్‌లు,ద్విచక్రవాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడకుండా మందుబాబులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.,చిల్లర దొంగతనాలు చేసే దొంగల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.దాదాపు 150 మంది పోలీసులు విధులు నిర్వహించారు.దీంతో వ్యాపారులు సజావుగా సాగడంతో వ్యాపారులు పోలీసులకు కృతజ్ఞాతలు తెలిపారు

## కేసి కెనాల్‌కు సాగునీరు విడుదల చేయించిన ఎంపి బైరెడ్డి శబరి

**– నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి కేసీ రైతులు కృతజ్ఞతలు**

**పగిడ్యాల, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలాలకు చెందిన కేసి కెనాల్ ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి జిల్లా కలెక్టర్ రాజకుమారి చెప్పడంతో సోమవారం సాగునీరు కేసికెనాల్ నీరువిడుదల చేయించినట్లు ప్రకటనలో డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా శుక్రవారం కేసికెనాల్ ఆయకట్టు రైతులు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి రెండు తడులు నీరు పెడితే పంట చేతికి వస్తుందనీ, నీరు పెట్టకపోతే పంటలు చేతికిరాక ఎండి పోడిపోయి తీవ్రంగా నష్టపోతామనీ ఎంపికి విజ్ఞప్తి చేశారు. వెంటనే రైతుల సంస్యలను నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పడంతో జిల్లా కలెక్టర్ కేసి కెనాల్ అధికారుల ద్వారా రైతుల పంటలువివరాలు సేకరించి రైతుల

సమస్యను అర్థం చేసుకున్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమవారం మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి ఒక పైపు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి ఒక పైపు నుంచి కేసి కెనాల్‌కు సాగునీరు విడుదల చేశారు. నీళ్లలేక కేసి కెనాల్ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో స్పందించిన నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి జిల్లా కలెక్టర్ రాజకుమారిలకు పగిడాక్యల, జూపాడుబంగ్లా మండలాలకు చెందిన కేసి కెనాల్ ఆయకుట్ట రైతులు కృజ్ఞతలు తెలిపారు.

## అహోబిలంలో బ్రహ్మోత్సవాల భద్రత ఏర్పాట్ల పరిశీలన

**– జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని అహోబిలంలో శ్రీలక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహోబిలం శ్రీలక్ష్మీ నరసింహా స్వామిదర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల భద్రతను దృష్టిలో వుంచుకొని తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్టుగా ఇతర మౌలిక వసతుల ఏర్పాటు చేయాలని, అలాగే ఎగువ అహోబిలం నందు కళ్యాణకట్ట, రథోత్సవం, విగ్రహాలను ఊరేగించే పరిసర ప్రాంతాలోల కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయడంతో పాటు సరైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సీఈవో రామానుజన్ ఆచార్యులు, డీఎస్పీ ప్రమోద్, రూరలల్ సిఐ బివి రమణ, రూరల్ ఎస్ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పవళింపు !

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వందలాది మంది తమ వినతులు సమర్పించేందుకు హాజరవుతుంటారు. ఈక్రమంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఒక వ్యక్తి ఆడిటోరియంలో చల్లని వాతావరణం కారణంగా గాఢ నిద్రలోకి జారుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. అధికారుల ప్రసంగాలు, మైక్ శబ్దాలు, ప్రజల రాకపోకలు ఉన్నప్పటికీ అతను ప్రశాంతంగా నిద్రపోవడం గమనార్హం. ఫిర్యాదుల స్వీకరణ ముగిసిన అనంతరం అతను నిదానంగా లేచి వెళ్లిపోయాడు. అతను ఎవరు అనే వివరాలు తెలియాల లేదు.

# భూ కేటాయింపు లేకుండా ప్రభుత్వభూమిలో వెళ్తే.. చర్యలు తీసుకుంటాం..!

**– ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి – రామళ్లకోటలో ప్రభుత్వ భూమి కబ్జాపై తహశీల్దార్ కార్యాలయంలో విచారణ...**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని రామళ్లకోటలో బందానిగుట్ట (బొగం దాని గుట్ట)పై సర్వేనెంబర్ 23లో 31.85 ఎకరాల ఏ.డబ్ల్యూ లా ్యండ్ (ప్రభుత్వ భూమి) ఉంది. అయితే ఆ గుట్టపై ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 9 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా చేసేందుకు ఆక్రమణదారుడు గత వారం రోజులుగా హిటాచి,జెసిబి యంత్రాలతో పెద్దపెద బండరాళ్లను పక్కకు తీసేసి చదును చేస్తున్న వైనంపై వివిధ వార్త పత్రికల్లో కథనాలు వచ్చాయి. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిలో పనులు చేస్తున్నది గ్రామానికి చెందిన గుంత వెంకటేశ్వర్లుగా గుర్తించి విఆర్వో వెంకటేశ్వర్లు ద్వారా అతనిని విచారణకు సోమవారం వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించారు. విచారణకు గుంత వెంకటేశ్వర్లుతో పాటు గ్రామపెద్దలు మాధవస్వామి, డీలర్‌శేషాలుతో పాటు మరికొందరు వచ్చారు. ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి గుంత వెంకటేశ్వర్లుతో మాట్లాడారు. భూ కేటాయింపులు లేకుండా ప్రభుత్వభూమిలో వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మీరు ఆ భూమిలో ఏమి హక్కు ఉందని వెళ్లారు అని అడుగగా గుంత వెంకటేశ్వర్లు తనతో పాటు మరో ముగ్గురు చిన్నమద్దయ్య, మద్దిలేటి, మీసాల మద్దిలేటిస్వామి ఉన్నారన్నారు. తనకు గ్రామ రెవెన్యూలో1.75 ఎకరాల భూమి ఉందని ఆ భూమి తక్కువగా ఉన్నందున సర్వేనెంబర్23లో సాగుచేసుకునేందుకు వెళ్లామన్నారు. తాము పట్టాపొలంలో త్రవ్వకాలు జరిపింది ప్రభుత్వ భూమి అని జరిపామని ఆ ఇస్కాల వీరనాగప్పది అని తమకు తెలియదని వారు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇంచార్జ్ తహశీల్దార్‌కు ఇచ్చారు. ఏదిఏమైనా సరే అనుమతులు లేకుండా ఆ భూమిలో ఎవరు వెళ్లిన వారిపై క్రిమినల్ కేసులు తప్పవని ఇంచార్జ్ డిటి గురుస్వామిరెడ్డి హెచ్చరించారు. గ్రామవిఆర్వో వెంకటేశ్వర్లును అక్కడకు పంపి పనులు ఆపివేయించామని ఇంచార్జ్ తహశీల్దార్ తెలిపారు. పట్టా భూమి రైతు ఇస్కాల వీరనాగప్పను బెదిరించి ఒప్పించి రాజీ చేసుకున్నట్లు సమాచారం.

## బాలిస్టిక్ సెపరేటర్ మిషన్ ప్రారంభించిన చైర్మన్

**నందికొట్కూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో ఉన్న డంప్ యార్డు ఏర్పాటు చేసిన బాలిస్టిక్ సెపరేటర్ మిషన్‌ను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. చైర్మన్, మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి మాట్లాడుతు డంపింగ్ యార్డులో సంవత్సరాలుగా తరబడి నిల్వ ఉన్న చెత్తను ఆధునాతన బాలిస్టిక్ సెపరేటర్ మిషన్ దాఆ్వరా క్లీన్ చేయడం జరుగుతుందని, ఈ మిషన్ ద్వారా యార్డులోని పాత వ్యర్థాలను మిషన్ ద్వారా ప్రాసెస్ చేసి అందులోని ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, మట్టి,రాళ్ళు, లోహాపు వస్తువులు వంటి అశుద్ధులను పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు..ఈ ప్రక్రియ తర్వాత లభించే శుద్ధమైన మట్టిలో పోషక విలువలు అధికంగా ఉంటాయని దీనిని రైతులు పొలాలలో ఎరువుగా వాడుకోవడం వలన భూమి సారవంతం అవుతుందని, అంతేకాక రసాయనిక ఎరువుల ఖర్చు తగ్గుతుందని, ఆసక్తి కలిగిన రైతులు దీనిని ఉచితంగా తరలించుకోవచ్చన్నారు. కావలసిన రైతులు మున్సిపల్ కార్యాలయంలో లేదా డంపు యార్డు వద్ద సంప్రదించాలని వారు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే కాకుండా రైతులకు మేలు కలుగుతుందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు చాంద్‌బాష, లాలు ప్రసాద్, వి.ఆర్.శ్రీను, డిఈఈ నాసిర్, ఏఈ దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని ఐసిడియస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ మొండి వైఖరిగా నిరసనగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షతన అంగన్వాడీలు ఐసిడియస్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు, ఏసురత్నం మాట్లాడుతు ప్రభుత్వం వచ్చి 20 నెలలు మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినప్పటికి అంగన్వాడీలకు ఇచ్చిన హామీల గురించి మాట్లాడడంలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హాయాంలో 42 రోజులు సమ్మె చేసినప్పుడు సమ్మెకు మద్దతుగా మాజీ సి.ఎం.హోదాలో చంద్రబాబునాయుడు, ఆయన ఎమ్మెల్యేలు వచ్చి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలన్నింటిని పరిష్కారిస్తామని, వేతనాలు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. హామీలను వెంటనే అమలు చేయాలని 23 నుండి 25 తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు 26,27 కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆందోళనలు అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలి వెళ్ళడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.మధార్‌బీ, కృష్ణిద్దిబీ, పద్మావతమ్మ, మల్లేశ్వరీ, రమణబాయ్, బాలీశ్వరి, వ్యాకాస నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, బెస్తరాజు పాల్గొన్నారు.

## రూ.129.87 కోట్లతో నీటి సమస్యకు పరిష్కారం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** ఎంత కాలంగా పట్టణ వాసులకు నీటి సమస్య పరిష్కారించేందుకు చేపట్టిన ప్రణాళికకు సర్వం సిద్ధం అయినట్లుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో రూ.129.87 కోట్లతో పట్టణంలోని 29 వార్డులకు నిరంతరం నీరు అంధించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అలగనూరు రిజర్వాయర్ ననుండి పంపింగ్ పద్ధతి ద్వారా నీటిని సేకరించి పట్టణానికి తరలించడం జరుగుతుందన్నారు. నీటి నిల్వ మరియు సరఫరా కోసం పట్టణంలోని కీలక ప్రాంతాల్లో 4 భారీ ఇఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మానాలు పూర్తి కావస్తున్నాయని, మొత్తం 29 వార్డులలోని ప్రతి ఇంటికి ప్రాజెక్టు ద్వారా స ్వచ్ఛమూఐన తాగునీరు అందుతుందని, ఈ ప్రాజెక్టు తరువాత నందికొట్కూరు పట్టణంలో దశాబ్దాలుగా ఉన్న నీటి సమస్య తొలగిపోతుందని ఆయన తెలిపారు. కౌన్సిలర్ చాంద్‌బాష, వి.ఆర్.శ్రీను పాల్గొన్నారు.

## జిల్లా భాషా ఉత్సవాల్లో అల్లూరు విద్యార్థుల ప్రతిభ

**నందికొట్కూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** జిల్లా భాషా ఉత్సవాలలో భాగంగా ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఆంగ్లం, హిందీలో అల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి మొదటి స్థానం సాధించి జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మూడవ తరగతి ఎస్..సాధియా(తెలుగు), ఏలక్ష్మి చేతన(ఆంగ్లం), బి.లిఖిత(హిందీ), ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.సన(తెలుగు), 8వ తరగతి పద్యాలు, గేయాలు స్పష్టంగా రాగయుక్తంగా చక్కటి అభినయంతో ప్రదర్శించి న్యాయ నిర్ణేతల వన్నలు పొంది ప్రశంశలు పొందారు. విద్యార్థుల ప్రతిభను తీర్చిదిద్దిన ఎస్.జి.టి. ఉపాధ్యాయురాలును అభినంధించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు పెర్సీ ఇమ్మాన్యుయేల్ , ఉపాధ్యాయ బృందం అభినంధించారు.

## ఇంటర్ పరీక్షకు 17 మంది గైర్హాజర్

**ఆస్పరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ఇంటర్ పరీక్షకు జూనియర్ కళాశాల నుండి 149 మంది, ఏపి మోడల్ స్కూల్ నుండి 106 మంది, కసూర్బా గాందీ పాఠశాల నుండి 38 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 293 మందికి గాను 17 మంది గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.

## ఘనంగా ఓబులేశ్వరస్వామి రథోత్సవం

**ఆస్పరి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో వెలిసిన భూనీల చెంచులక్ష్మి ఓబులేశ్వరస్వామి రథోత్సవం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అనంతరం బుక్కిపిండి సేవా, నుగులాట, వసంతోత్సవం, చక్రస్నానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాలు కావున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.గంగాధర్ ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజనయ్య, గ్రామ పెద్దలు వీరన్న ఆచారి,, లక్ష్మన్న, అహోబిలం, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కృష్ణ, సుదర్శన్, జగన్నాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారవేదికను సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః**

ప్రజా సమస్యల పరిష్కారవేదికను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఉమా రాణి అన్నారు. ఆమె సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు అయా శాఖల అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారవేదికకు వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. ఇందులో భాగంగా సోమవారం 4 రైతుల భూములకు సంబంధించి అర్జీలు సమర్పించారన్నారు. వాటిని వెంటనే పరిష్కారం చేయాలని సిబ్బందికి సూచించామన్నారు.

## మహిళలు చిన్నారులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు..!

**తుగ్గలి,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** మహిళలు, చిన్నారులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని అలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ అన్నారు. సోమవారం తుగ్గలి లోని పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతు మహిళలు, చిన్నారులపై ఎవరైనా దాడులు, వేదింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమాజంలో మహిళలు,బాలికలు, చిన్నారుల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారులపై లైంగిక దాడులు, బాల్య వివాహాలు, గృహ హింస, ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, వంటి నేరాలను అసలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు. భాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు,అపరిచితుల వ్యక్తుల నుండి వాట్సాప్‌ల ద్వారా వచ్చే లింకులను ఓపన్ చేయరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100,112 నంబర్లకు కాల్ చేయాలని, మహిళలకు హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్పలైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అంధించాలని తెలిపారు. తుగ్గలి ఎస్సై నరేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిటి సేవలను తిరిగి ప్రారంభించాలి

**తుగ్గలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతల్లో కీలక సేవలు అంధిస్తున్న ఆర్డిటి(రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని ఎస్టీ సెల్ తాలుకా అధ్యక్షుడు గిరిజన నాయకుడు భీమా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఆర్డిటి సేవలు నిలిచి పోవడంతో గిరిజన గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాలు తీవ్ర ప్రభావితమయ్యాయని తెలిపారు. ఆర్డిటి సంస్థ గతంలో గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు వసతి గృహాలు, పాఠశాల మౌలిక వసతుల మెరుగుదల బాలికల విద్య ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేసింది. అదే విధంగా ఆరోగ్య శిబిరలు, కంటి పరీక్షలు, వికలాంగులకు పరికరాల పంపిణి, మహిళా సంఘాలకు స్వయం ఉపాధి శిక్షణలు నిర్వహించి గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని బలోపేతం చేసింది. ప్రసుత్తం ఈ సేవలు నిలిచి పోవడంతో పేద గిరిజన కుటుంబాలు ఆర్థికంగా, సమాజికంగా వెనుబడుతున్నాయని, విద్యార్థులు చదువు మద్యలోనే ఆగిపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదనన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్డిటి సేవలు తిరిగి ప్రారంభించాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం రాజకీయ విభేదాలు పక్కన పెట్టి అందరు కలిసి ముందుకు రావాలని ఆయన కోరారు.

## ఐట ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

**వెలుగోడు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** పట్టణంలోని ఏపి మోడల్ స్కూల్ నందు ఐట(ఆల్ ఇండియాఐడియల్ టీచర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సోమవారం కెరీర్ గైడెన్స్ మరియు ఆరోగ్య హెల్త్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీనస్ హాస ్పటల్ వైద్యులు రామచంద్రన్ రాయల్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల సమయంలో మానసికంగాను మరియు శారీరకంగాను ఆరోగ్యాన్ని కాపడుకోవలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యపరమైన సూత్రాలు అవగాహన కలిగి ఉండాలన్నారు.. విద్యార్థులు ముఖ్యంగా తీసుకునే ఆహారంలో విటమిన్స్ కలిగిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. విద్యను కూడా సులభ పద్ధతిలో నేర్చుకుంటే మెదడుపై ఒత్తిడి ఉండదన్నారు. అనంతరం ఐట జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సలీం మాట్లాడుతు విద్యార్థులు నైతికతతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరుతో సమాజంలో మానవ విలువలను పెంపొందించాలని కోరారు. కన్వీనర్ సలీం, పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, సభ్యులు వాలెంటీర్లు మరియు పాఠశాఆల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి లాంగ్వేజీ ఫెస్టివల్‌లో ప్రధమస్థానంలో నిలిచిన రుద్రవరం ఆదర్శపాఠశాల

**రుద్రవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** జిల్లాస్థాయి తెలుగు, ఇంగ్లీషు భాషల పోటీలను నంద్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈపోటీల్లో రు ద్రవరం ఆదర్శపాఠశాలకు చెందిన విద్యారు ్థల తమప్రతిభను చాటుతూ విశేష విజయాలను సాధించి పాఠశాలను ప్రధమస్థానంలో నిలిపారని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో రుద్రవరం ఆదర్శపాఠశాలను ప్రధమస్థానంలో నిలిపినందులకు విద్యార్థులకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తెలుగుభాషలో నిర్వహించిన వివిధ పోటీల్లో 7వ తరగతి విద్యార్థి జతేంద్ర సింహా అద్భుతమైన ప్రదర్శనతో ప్రధమ బహుమతి సాధించారన్నారు. అలాగే ఇంగ్లీష్ భాషలో నిర్వహించిన పోటీలో శశిధర్ ప్రధమస్థానం సాధించారన్నారు. హరిక ద్వితీయ బహుమతిని సాధించి తమ ప్రతిభను నిరూపించారన్నారు. విద్యార్థులను ఉన్నతస్థానాల్లో తీర్చిదిద్దిన ఉపాధ్యాయబృందానికి పాఠశాల తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి పి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారన్నారు.

## మహానందిలో ప్రముఖుల పూజలు

**మహానంది, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షే త్రంలో ప్రముఖులు పూజలు నిర్వహించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సాయిరెడ్డి స్వామివారి దర్శనార్థమై వచ్చారు. వారికి ఆలయ ముఖమండపం వద్ద వేదపండితులు నాగేశ్వరశర్మ, పూజారి జనార్ధన్‌లు స్వాగతం పలికారు. కళ్యాణ మండపంలో వేదాశీర్వచనం మధ్య సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి కండువా కప్పి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అలాగే జబర్ధస్ నటుడు, బలగం సినిమా డైరెక్టర్ వేణు దంపతులు పూజలు నిర్వహించారు. వారి వెంట చందు, మురళి ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** విద్యార్థులకు నాణ ్యమైన భోజనం అందించాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబరు లింగాల నాగరాజు అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిత్యం కూరగాయలు, ఆకుకూరలను పర్యవేక్షించాలని సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు నాణ ్యమైన భోజనం అందించాలన్నారు. నిర్లక్ష్యం, లోపాలు జరిగినట్లయితే చర్యలు తప్పవన్నారు.

## మార్కెట్‌యార్డులో.. శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు..

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం ఎన్‌సీసీఎఫ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. డిసీఎంఎస్ ఆళ్లగడ్డ మేనేజర్ ప్రవీణ్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డిఎం హరినాథ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి శనగపంటను అమ్మకానికి తీసుకురావాలనేకునే రైతులు ముందుగా సమీపంలోని రైతు సేవా కేంద్రంలో నమోదచేసుకోవాలని సూచించారు. ఈక్రాప్ చేసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.5875 చెల్లిస్తు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన శనగను మార్కెట్‌యార్డుకు తీసుకువచ్చి ప్రభుత్వ ధరకు విక్రయించుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులన సంప్రదించాలని ఆయన తెలిపారు. అనంతరం వ్యవసాయశాఖ ఏడి విజయశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆళ్లగడ్డ మండలంలోని 5274 ఎకరాల్లో రైతులు శనగపంటను సాగుచేసినట్లు తెలిపారు. ఉయ్యలవాడ మండలంలో 32,035 ఎకరాలు దొర్నిపాడు మండలంలో 8,714 ఎకరాలు, చాగలమర్రి మండలంలోని 5,357 ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి నారాయణస్వామి, సూపర్‌వైజర్లు సురేష్,నరేష్, అగ్రికల్చర్ ఏవోలు కిశోర్‌కుమార్‌రెడ్డి, రంగనేతాజీ, సుమతి, శ్రీనివాసరెడ్డి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో దేవస్థానం ఉద్యోగి ఆత్మహత్య

**మహానంది, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మహానంది దేవస్థానంలో రికార్డు అసిసె ్టంట్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య (54) అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఈయన అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున ఇంటిలో ఉరివేసుకొని మృతిచెందినట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటరు మొదటి సంవత్సరం పరీక్షలు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః**

కర్నూలు జిల్లాలో సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మొదటి సంవత ్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగాయి. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 26,925 మంది విద్యార్థులకు కేటాయించగా అందులో 26,102 మంది హాజరయ్యారు. 803 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు వెల్లడించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సంతృప్తికర పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి పరీక్ష రోజున ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకొని తమకు కేటాయించిన హాలును పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ఉదయం 9 గంటల తరువాత నిమిషం అలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు. విద్యార్థులు సమయపాలన పాటిస్తు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు.

## సమతుల ఆహారమే ఆరోగ్యానికి మూలం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** స్థానిక కెవిఆర్ ప్రభుత్వం మహిళా కళాశాలలోని హోం సైన్సు విభాగం ఆధ్వర్యంలో సమతుల ఆహారం మరియు పోషకాహార విలువలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈసందర్భంగా వివిధ వయసుల వారు వారి లింగం మరియు శారీరక శ్రమను బట్టి తీసుకోవాల్సిన పోషకాహార ప్రమాణాలను విద్యార్థినులు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో డైట్ ప్లాన్ తయారి, ప్రతిఒక్కరికి అవసరమైన క్యాలరీల లెక్కలు, ప్రోటిన్లు, విటమిన్లు, మరియు ఖనిజ లవణాల అవసరాలు ఎలా లెక్కించాలో ప్రత్యక్షంగా వివరించారు. హోం సైన్సు లెక్చరర్ డా.జాన్సీరాణి మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోవడం దా ్వరా అనేక ఆరోగ్యసమస్యలు నివారించవచ్చని ముఖ్యంగా విద్యారి ్థ దశలో పౌష్టికాహారం అత్యంత అవసరమని సమతుల ఆహారం చైతన్యం పెంపొందించడం తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా ప్రోత ్సహించడమే ఈకార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి, ఆర్తి చక్ర, అధ్యాపకురాలు నిఖీలారెడ్డి, డా.ఎస్ సునీత, విద్యార్థినిలు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థినిల చొరవను అభినందిస్తు ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.

## ఉపాధి పనులపై సామాజీక తనిఖీ..

**– ఎంపీడీవో భాగ్యలక్ష్మీ**

**రుద్రవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ఈనెల 26న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులపై 19వ సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 1-04-2024 నుంచి 31-03-2025 వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామి పనులపై సామాజిక తనిఖీల్లో వచ్చిన అంశాలపై ప్రజావేదిక నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్‌గా డాలు రత్నమయ్య

# ఉరకలు..పరుగులు..

**: పరీక్షల గడువు నిమిషంతో దూర విద్యార్థుల ఆతం.. : పరీక్షలను రాసేందుకు ఇంటర్ విద్యార్థుల ఫీట్లు.. : ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలు..**

**కోసిగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబందించి అధికారులు నిర్ణయించిన సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినట్లైతే పరీక్ష కంద్రంలోనికి ప్రవేశం లేదనే నిబంధనతో ఇంటర్ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉరుకులు, పరుగులు పెట్టారు.. సోమవారం ఉదయ 9 గంటలకే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలనే ఆతృతతో కెటాయించిన కేంద్రాలకు చేరుకునేందుకు ప్రయాస పడ్డారు. అంతేకాక కేంద్రానికి చేరుకున్నప్పటికి పరీక్ష హాలు గురించి బోర్డులో తమ నంబర్లను తెలుసుకునేందుకు పోటీపడ్డారు. ముఖ్యంగా విద్యార్థినీయులు తమ నంబర్లను తెలుసుకునేందుకు పలు ఇబ్బందులు పడ్డారు. ఏదిఏమైనా సకాలంలో పరీక్షలు ప్రశాంతంగాప్రారంభమయ్యాయి.ఇకకోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబందించి 278 మందికి గానూ 236 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.. 42 మంది పరీక్షలకు సమయం అయిపోయిందని గైర్హాజరైనట్లు తెలుస్తోంది.. అలాగే నారాయణ కశాశాలలో 283మంది విద్యార్థులకు గానూ 274 మంది హాజరై పరీక్షలకు హాజరయ్యారు..కేవలం 9 మంది మాత్రమే పరీక్షలకు హాజరు కాలేకపోయారు.. రెండు కేంద్రాలకు సంబందించి 51 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిసింది.. ఇక పరీక్ష హాలులో సిసి కెమెరాలను అమర్చడంతో పాటు విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించారు. మంచి నీటి వసతిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆరోగ్య కార్యకర్తను కూడా నియమించారు. విద్యార్థులకు పరీక్షలు రాసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా బెంచీలను ఏర్పాటు చేసారు. జంబ్లింగ్ పద్ధతి కింద ఈ సారి నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాస్తుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నారాయణ కళాశాలలో పరీక్షలు రాస్తున్నట్లు, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు నారాయణ కళాశాలలో పరీక్షలను రాస్తున్నారు..ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షల ఛీఫ్‌గా లక్ష్మిదేవి, డిపార్టుమెంటల్‌గా రమణమూర్తి సిట్టింగ్ స్క్వాడ్‌గా చంద్రశేఖర్, నారాయణ కళాశాలలో ఛీఫ్‌గా అనురాధ, డిపార్టుమెంట్ గోవిందరాజులు, సిట్టింగ్ స్క్వాడ్‌గా నాగేష్‌లను నియమించారు.. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు.. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా వసంతోత్సవం..

**హాలహర్వి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో శ్రీ సిద్ధలింగేశ్వరస్వామి, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్సవాలను పురస్కరించుకుని సోమవారం వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వసంతోత్సవం సందర్భంగా గాదిలింగేశ్వరస్వామికి ఆకు పూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములవారికి మంగళహారతులు, పల్లకిసేవ, శాంతిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. పల్లకిలో ఊరేగిస్తున్న స్వామివారిని భక్తులు దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్, పూజారి మల్లన్న, యల్లప్ప, డీపీ గాదిలింగప్ప, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లింగమల్లప్ప పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు 6 మంంది విద్యార్థులు గైర్హాజరు

**: మోడల్‌స్కూల్ పరీక్షకేంద్రంను పరిశీలించిన ఎస్ఐ**

**పగిడ్యాల, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పగిడ్యాల ఏపి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 2025-26 సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియెట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షా కేంద్రంలో ఏపి మోడల్‌స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, కస్తూర్బా విద్యార్థినీలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలు పరీక్షలు రాస్తున్నారు. అయితే ఈ పరీక్షలకు మోదటి రోజు 6 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఛీఫ్ సూపరింటెండెంటు రామమోహనరెడ్డి, డిపార్టుమెంటల్ అధికారి వేణుగోపాశ్‌రెడ్డి తెలిపారు. 184మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హజరుకావలసి వుండగా 178మంది మాత్రమే పరీక్షలకు హజరుకాగా 6మంది గైర్హాజరైనట్లు వారు తెలిపారు. ఏపి మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రంవద్ద 144సెక్షషన్ విధించారు.ఏపి మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముచ్చుమర్రి ఎస్ఐ నరేంద్ర పర్యవేక్షించారు.

## విద్యార్థులను అభినందించిన ఎంఈఓలు

**పగిడ్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పగిడ్యాల భవితకేంద్రం విద్యార్థులను సోమవారం మండల విద్యాశాఖాధికారి -1,పి.సుభాన్, మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీ మోహన్‌రెడ్డిలు అభినందించారు. నంద్యాలలో జరిగిన సాంస్కృతిక పోటీలలో పగిడ్యాల మండలం భవిత కేంద్రం నుండి 6మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. దీంతో సోమవారం మండల విద్యాధికారులు పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డి విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భవితకేంద్రం నిర్వాహకులు రామకృష్ణయ్య, అరుణకుమారి పాల్గొన్నారు.

## మల్లెపల్లిలో పిచ్చికుక్క స్వైరవిహారం

**– 11 మంది దాకా కుక్కకాటుకు గురయ్యారు..**

**– ఆవులను, బర్రెలను, చిన్నదూడ పిల్లలను వదలని పిచ్చికుక్క..**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లెపల్లిలో సోమవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన చిన్నస్వామిని పిచ్చికుక్క కరచినట్లు తెలిపాడు.అదేవిధంగా గ్రామంలోని పలువీధులలో ఆ పిచ్చికుక్క తిరుగుతూ రాజేష్, గోవిందరెడ్డి, శైలజ, మధు, నాగార్జున, రామాంజనేయులు, రాములమ్మ,రాంబాబులతో పాటు అల్లుగుండు గ్రామంలో ఇద్దరిని ఆ పిచ్చికుక్క కరచినట్లు గ్రామస్తులు తెలిపారు.వీరంతా వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్నట్లు సమాచారం. బర్రెలను, ఆవులను, చిన్నదూడపిల్లలను సైతం ఆ పిచ్చికుక్క వదలలేదు.ఇక బొమ్మిరెడ్డిపల్లిలో ఒక చిన్న పిల్లాడి గొంతు దగ్గర కొరకడంతో కుటుంబసభ్యులు ఆ పిల్లాడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం.ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు చేపట్టండి

**హొళగుంద, ఫిబ్రవరి 23, ప్రభాతవార ;** మండలంలోని వందవాగికి నుంచి హెబ్బటం వరకు ఎల్ఎల్‌సీ కాలువపై జరుగుతున్న కాల్వ మరమ్మతు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని బోర్డు ఎస్ఈ నారాయణనాయక్ ఆదేశించారు. సోమవారం ఆయన స్థానికంగా జరుగుతున్న పనులను ఎస్‌డీఓ సురేష్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. పనులు నిర్వహిస్తున్న ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్స్, ఏవీఆర్ కన్‌స్ట్రక్షన్స్ సిబ్బందితో ఆయన మాట్లాడి పనుల నాణ్యత విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌సీ కన్‌స్ట్రక్షన్ సిబ్బంది రమేష్, ఏబీఆర్ కన్‌స్ట్రక్షన్ సిబ్బంది రామకృష్ణ, శివారెడ్డి తదితర బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కండి

**బనగానపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు ఇక్కడి కళాశాలలో చదివి మంచి స్థానంలో ఉన్నవారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ లలిత పూర్వ విద్యార్థులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపల్ లలిత మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, మౌలిక సదుపాయాల విస్తరణ మరియు అకాడమిక్ మెరుగుదల కోసం పూర్వ విద్యార్థుల సహకారం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులైన మీ సహకారంతో కళాశాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించవచ్చని, విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు.

## చర్చి నిర్మాణానికి రూ.20 వేలు విరాళం

**మంత్రాలయం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు జక్కయ్య నూతన చర్చి నిర్మాణానికి సోమవారం ఆర్థిక సాయం చేశారు. వివరాల మేరకు.... గొనెగండ్ల మండలం పుట్టపాశం గ్రామంలో ఏబీఎం నూతన చర్చిని నిర్మిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న జక్కయ్య చర్చి సంఘ పెద్దలకు తన స్వగృహంలో రూ.20 వేలు నగదు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు జక్కయ్యను పూలమాలలు, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు రత్నమయ్య, సుదర్శనం, హనుమన్న, హనుమంతు, చిన్నసోమన్న, మార్కు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫాగింగ్ సేవలు

**రుద్రవరం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మండలంలోని నర్సాపురం గ్రామంలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా దోమల నివారణ కోసం సోమవారం ఫాగింగ్ సేవలను నిర్వహించినట్లు పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోమలు విఫరితంగా వృద్ధి చెంది ప్రజలపై దాడిచేస్తుండడంతో ప్రజలు రోగాలభారీన పడకుండా దోమలను నివారించడానికి ఫాగింగ్‌ను స్ప్రేచేయడం జరిగిందన్నారు.

## ఇంటర్ పరీక్షలను పర్యవేక్షించిన సిఐ రమేష్‌బాబు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మొదట సంవత్సరం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈపరీక్ష కేంద్రానికి సిఐ రమేష్‌బాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బందోబస్తు నిర్వహించి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు తమ స్వశక్తితో చదివి పరీక్షలు రాస్తే వారికి భవిష్యత్తు ఉందని ప్రతిఒక్కరు ఈపరీక్ష సమయాన్ని వృదాచేయకుండా చదువుకొని పరీక్షలు రాయాలని విద్యార్థులను కోరారు.

## అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలి

**హొళగుంద, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** మండలంలో ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు ఇచ్చిన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డీఈ విజయ్‌కుమార్, మండల హౌసింగ్ ఏఈ రవివర్మలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలు కొన్ని పూర్తి దశలో, మరికొన్ని అసంపూర్తి దశలో, ఇంకొన్ని అరకొరగా ఉన్నాయన్నారు. మార్చి 30వ తేదీలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇకపై అరకొరగా ఉన్న గృహాలన్నీ పూర్తి జరిగేంతవరకు కొత్త ఇంటి నిర్మాణాలకు అనుమతులు రావన్నారు.

## నిఘానీడలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం..!

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రమైన జూపాడుబంగ్లా లోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కావడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు.పరీక్ష వ్రాసేందుకు వచ్చిన విద్యార్థులను 8.30 గంటల నుంచి పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. విద్యార్థులను క్షుణంగా పరిశీలించి, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లోపలికి అనుమతించలేదు. విద్యార్థులను తనిఖీ చేసిన తరువాత లోపలికి అనుమతించారు. పరీక్ష కేంద్రంలోని పరీక్ష గదుల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు. సిసి కెమెరాలు ప్రాంతీయ తనిఖీ అధికారి, ఇంటర్ విద్యా మండలి కార్యాలయానికి అనుసంధానంగా పనిచేస్తాయన్నారు. 195 విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హజరు కావాల్సి వుండగా నలుగురు విద్యార్థులు గైర్హజరైనట్లు రమేష్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ సుంకన్న, మద్దిలేటిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వేతనం పెంచాలి

**బనగానపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వము ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని సోమవారము బనగానపల్లె లో ఎంపీడీవో కార్యాలయం ముందర అంగనవాడి టీచర్స్ మరియు వెల్ఫేర్ యూనియన్ ,సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం ఇతర డిమాండ్స్ అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం సుధాకర్, జె వి సుబ్బయ్య, అంగనవాడి ప్రాజెక్టు అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటలక్ష్మి, రోజా రమణి 2024 ఎన్నికల కంట ముందు వేతనాలు మరియు ఇతర డిమాండ్స్ పరిష్కారం చేయాలని 42 రోజుల పాటు అంగన్వాడీలు నిరవధిక సమ్మె నిర్వహించడం జరిగింది. అప్పటి ప్రభుత్వము అంగన్వాడి హెల్పర్స్ వేతనాల విషయంలో పట్టించుకోకపోవడంతో ప్రతిపక్షంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంగన్వాడీలు చేసే న్యాయమైన డిమాండ్ల కోసం మీ హామీలు అధికారంలోకి వస్తానే పరిష్కారం చేస్తామని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పైబడిన అంగనవాడిలా డిమాండ్లను పరిష్కారం చేయలేదని తక్షణమే ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలు పెంచాలని మరియు ఇతర డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

## ప్రైవేటు కోళాయిల మొండి బకాయిలు కట్టాలి

**బనగానపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బనగానపల్లె గ్రామ పంచాయతీ పరిదిలో వున్న సంవత్సరాల తరబడి బకాయి వున్న ప్రయివేటు కొళాయిల మొండి బాకయిల ను సోమవారం సిబ్బందితో కలిసి పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు అలాగే కొళాయి పన్ను చెల్లించని వారి మంచినీటి కొళాయి తొలగించి డమ్మీ కొట్టడం జరిగిందన్నారు పట్టణంలో అందరు సకాలములో ఇంటి పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీకి సహకరించలని గ్రామపంచాయతీ ఈఓ బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి తెలియ చేశారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ఆరో ప్లాంట్ ఏర్పాటు

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మీది వేముల గ్రామం నందు ఐటిసి తరఫున త్రాగునీటి కోసం సోమవారం ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగినది. అందుకు గ్రామ ప్రజలు ఆనందము వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటిసి తరఫున ప్రసాద్,, ఖాజా, లిఖిత, ముని, గ్రామ సెక్రెటరీ సౌజన్య, ప్రభాకర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఐటీసీ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ ప్రాణ కోటికి నీరు జీవనాధారం అని అలాంటి నీటిని మనం స్వచ్ఛమైనదిగా తీసుకుంటే ఆరోగ్యానికి మరింత ఉపయుక్తమని వారు తెలిపారు. కలషితం లేని స్వచ్ఛమైన నీటిని అందించడానికి నీటిని శుద్ధి చేసే ఆర్వో ప్లాంటును మా సంస్థ తరఫున ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ను గ్రామస్తులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని మంచి నీటిని వినియోగించుకోవాలని వారు కోరారు.

## రాబోయే ఎన్నికల్లో మన సత్తా చాటుదాం..!

**డోన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని జిల్లా ఉపాధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామంలో 177 బూతుల తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మెజార్టీ బూతులను రుద్రవరం మండలం అబ్జర్వర్ గా వచ్చిన ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారు ఆర్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ అమ్మగారు ఆదేశాల మేరకు ఈరోజుఆర్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామంలో ఈ బూతులలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడానికి గల కారణాలను పరిశీలించి ఆ గ్రామంలో నాయకులను కార్యకర్తలను వారి కృషిని తెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడిన నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా రేపు స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు 2029లో సార్వత్రిక ఎన్నికలలో మంచి మెజార్టీ తీసుకురావటకు కృషి చేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశించడం జరిగింది. ముత్తలూరు గ్రామ నాయకులు యూనిట్ ఇన్చార్జి నాగేశ్వర్ రెడ్డి గారు బాలనాగ రెడ్డి గారు రామచంద్ర రెడ్డి గారు బూత్ కన్వీనర్లు బూతు కో కన్వీనర్ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం అయినది.

## గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైల్వేస్టేషన్‌లో టికెట్ కౌంటర్ వద్దసుమారు 60 సంవత్సరాల వృద్దుడు శవమై కనిపించాడు. వ్యక్తి గ్రే కలర్ షర్ట్, స్కైబ్లూ గడుల లుంగీ, ధరించి నడుముకు ఎర్రని మొలతాడు కట్టుకొని ఉన్నాడు. మూడవ పట్టణ పోలీసులు వ్యక్తి శవాన్ని ప్రభుత్వాసుప త్రిలోకి మార్చరీకి తరలించారు. ఏవరైనా సదరు వ వ్యక్తిని గుర్తించిన యెడల నంద్యాల త్రీటౌన్ నందు సంప్రదించగలరు. నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ 9121101088ను సంప్రదించాలన్నారు.

## సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ..!

**పెద్దకడుమూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడబూరు లో స్థానిక ఎస్సీ కాలనీ ఐదవ వార్డు నందు అలాగే బీసీ కాలనీ లక్ష్మి పేట నందు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షలతో చేపట్టే సిసి రోడ్లు నిర్మాణానికి సోమవారం ఎంపీపీ శ్రీవిద్య రామ్మోహన్ రెడ్డి వైసిపి నేతలు పురుషోత్తం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూజారి ఈరన్నలు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కృషి వల్ల 75 లక్షల నిధులు మంజూరు అయ్యాయని వీటి ద్వారా హనుమాపురం గవిగట్టు కంబదహాల్ కల్లుకుంట రంగాపురం తదితర గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎంపిటిసి సభ్యులు సుజాత వైసిపి నాయకులు ముక్కరన్న అర్లప్ప ఈరన్న రాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగుతాయి

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధిః** దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డా.జి రవికృష్ణ పేర్కొన్నారు. జిల్లా దివా ్యంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దేనియల్‌పురం గేటు సమీపంలో ఉన్న హిందూస్థాన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని గుత్తి శ్రీహరి సౌజన్యంతో రూ.40 వేలు విలువచేసే మూడు చక్రాల సైకిళ్ళను ఐదు మంది దివ్యాంగులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా దాత శ్రీహరిని డా.జి. రవికృష్ణ, అధ్యక్షులు ఎం పి వి రమణయ్యలు శాలువ జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. గుత్తి శ్రీహరి భవిష్యత్తులో కూడ దివ్యాంగులకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిపి వెంకటస్వామి పెట్రోల్ ఫిల్లింగ్‌స్టేషన్ అకౌంటేంట్ మోహన్, లయన్స్ క్లబ్ సభ్యుడు రామయ్య, కార్యాలయ కార్యదర్శి ఆలా మధు, సూర్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నిరసన దీక్షలు చేపట్టిన అంగన్వాడీలు..

**డోన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాకముందు అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పిన మాటను నిలుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ సంస్థ అంగన్వాడీలు ఏఐటీయూసీ అనుబంధ సంబంధించిన అంగన్వాడీలు రోడ్డు ఎక్కి నిరసన దీక్షలు చేపట్టారు సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య సిఐటి యు నాయకులు శివరాములు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు అదేవిధంగా వైఎస్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో అనేక పోరాటాలు చేసి చివరకు అసెంబ్లీ ఎన్నికల్లో సందర్భంలో 42 రోజులు సమ్మె అంగన్వాడి వర్కర్స్ రోడ్డు మీదనే ఉండి సమ్మె ఆపేశారు సందే చేసినప్పుడు వర్కర్స్ పై నిర్బంధాలు పోలీస్ కేసు లాటి దెబ్బలు చివరికి ఇస్మా ప్రయోగించారు అయినా బూటకపు మాటలతో సమ్మె విరమింప చేశారు పట్టణంలో తాసిల్దార్ కార్యాల మీద నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు జీతాలు పెంచేంతవరకు డ్యూటీలకు హాజరు కామని హెచ్చరిస్తున్నారు ఇచ్చిన హామీలను అందజేసి మాట వెల్లిపోవాలని డిమాండ్ చేశారు.

## అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం..

**మంత్రాలయం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సీఐటీయూ మంత్రాలయం మండల కార్యదర్శి భీమేశ్వరి, ప్రాజెక్టు కార్యదర్శి ఎంసీబ సుజాత, సీఐటీయూ నాయులు హెచ్.జయరాజు అన్నారు.అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం మంత్రాలయంలో వారు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల

# డాక్యుమెంట్ అప్లోడింగ్‌లో వేగం పెంచండి

**– ఏకీకృత కుటుంబ సర్వే త్వరితగతిన పూర్తిచేయాలి**

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో అధికారులు మరింత బాధ్యతతో వేగవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఈపీటిఎస్ (ఎలక్ట్రానిక్ ప్రాసెసింగ్ అఫ్ టాక్స్ సెస్ అండ్ సర్వీసెస్) అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రతిసోమవారం ప్రత్యేకంగా ఈ అంశంపై సమీక్షిస్తానని అధికారులకు సూచించారు. డాక్యుమెంట్ సబ్మిషన్ లక్ష్యాన్ని 13 లక్షల నుండి 15 లక్షలకు పెంచినట్లు తెలిపారు. పెరిగిన లక్ష్యాన్ని సాధించేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందించి ప్రతి మండలస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే పూర్తిచేయాలనికి ఈనెల 28 చివరితేదిగా నిర్ణయించబడిందని పెండింగ్‌లో ఉన్న లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకొని ఆ మేరకు పూర్తిచేయాలని కలెక్టర్ అదేశించారు. గడువులోపు సర్వేపూర్తి చేసి వివరాలు సమగ్రంగా అప్‌లోడ్ చేయాలని అదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు, పారిశుద్ధ్యం బస్సు సౌకర్యాలు వంటి మౌలిక సదుపాయాలు సరైన రీతిలో కల్పించాలన్నారు. ఉద్యోగుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఐగాట్ కోర్సులను ఏర్పాటు చేసిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం 40 ఐగాట్ అన్‌లైన్ కోర్సులను పూర్తిచేసి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను సమయపాలనతో పూర్తిచేసి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అదేశించారు.

# మద్యం మత్తులో.. మర్డర్..!

**: ఒకరు మృతి ఇద్దరికి గాయాలు**

**కర్నూలు నగరంలో అర్ధరాత్రి దారుణ హత్య చోటుచేసుకుంది. మద్యం మత్తులో జరిగిన గొడవ ప్రాణాంతకంగా మారింది. ఖండేరికి చెందిన ముగ్గురిపై బండిమెట్టకు చెందిన వ్యక్తులు కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో మనోహర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్, మారుతి అనే ఇద్దరు గాయపడగా, వారిని వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్న విషయంపై జరిగిన వాగ్వాదం హత్యకు దారితీయడం స్థానికంగా ఉద్రిక్తతకు కారణమైంది.**

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మృతుడు మనోహర్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇదిలా ఉండగా, పోస్టుమార్టం అనంతరం మృత దేహంతో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున కుల సంఘాల నాయకులు, సభ్యులు ఆందోళనకు దిగారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం..

**: బిజెపి నాయకులు బివి సుబ్బారెడ్డి**

**బనగానపల్లె ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బిజెపి నాయకులు బివి సుబ్బారెడ్డి, కాలింగిరి రాముడు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కార్యాచరణ స్థానిక కార్యాలయం నుండే కొనసాగిస్తామని ప్రతి పేద వారికి అండగా ఉంటామని సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## సమస్యల్ని త్వరలోనే నివృత్తి చేస్తాం

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం మొదటి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కార్యదర్శి ఆర్. జయలక్ష్మి, చైర్మన్ గోల్కొండ అజ్మత్ బి, వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి మరియు ఇతర పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మార్కెట్ యార్డుకు నిత్యం సుమారు 2000 నుండి 2500 వరకు రైతులు మరియు వ్యాపారులు వస్తున్నారని తెలిపారు. మార్కెట్‌లో జరిగే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా, మార్కెట్ యార్డుకు స్థల సమస్య తీవ్రంగా ఉన్నదని అంగీకరించారు. పక్కనే ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని మార్కెట్‌కు కేటాయించే విషయమై ప్రతిపాదన పంపారా అని ప్రశ్నించగా, ఆ స్థలం మార్కెట్ కమిటీదేనని నిర్ధారించే ఆధారాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన పంపిస్తామని కార్యదర్శి తెలిపారు. అలాగే ఆర్థిక విషయాలపై స్పందిస్తూ, మార్కెడ్ ద్వారా ఉల్లిగడ్డల కొనుగోళ్లు జరిగిందని దాని ద్వారా 1 కోటి 50 లక్షల రూపాయల తగ్గుదల నమోదైందని వెల్లడించారు.

## బయటపడుతున్న సంగమేశ్వర గర్భాలయశిఖరం

**కొత్తపల్లె, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మండల పరిధిలోని సప్తనదుల సంగమేశ్వర ఆలయ శిఖరం కొద్ది కొద్దిగా బయట కనబడుతుంది. శ్రీశైల జలాశయ నీటిమట్టం 863 అడుగులకు చేరడంతో సోమవారం ఆలయ శిఖరం దర్శనమిస్తుంది. మరో మూడు అడుగుల నీటిమట్టం తగ్గితే ఆలయశిఖరం పూర్తి దర్శనం ఇస్తుందని ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. కృష్ణమ్మ ఒడి నుండి సంగమేశ్వర ఆలయం కనువిందు చేస్తుంది దాదాపు 8 నెలల తరువాత సంగమేశ్వర శిఖరం భక్తులకు కనువిందు చేస్తుంది.

## లడక్ జాతీయ శిక్షణకు దివ్యాంగ విద్యార్థి ఎంపిక

**గడివేముల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో 10వ తరగతి చదివే విద్యార్థి డి.మౌలాలి ఎవరెస్టు అధిరోహణ ల్యోంగా రాష్ట్రసా ్థఇలో ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి హై ఆల్టిట్యూడ్ ట్రైనింగ్‌కు అర్హత సాధించాడు. డిసెంబర్ 6వ తేదీన నంద్యాల జిల్లాలో జరిగిన జోనల్ అడ్వెంచర్స్ స్పోర్ట్స్‌లో ఎంపికై అనంతరం కడప జిల్లా గండికోటలో నెల రోజుల శిక్షణ పూర్తి చేసి హిమాలయ ప్రాంతం లడక్‌లో జాతీయ శిక్షణకు ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 06వ తేదీ వరకు ఈ విద్యార్థికి లడక్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆ విద్యార్థిని జిల్లా అధికారులు మాధవీలత, ప్రసన్నకుమార్, జగన్‌మోహన్‌రెడ్డిలు ఆదివారం రాత్రి నంద్యాల రైలే ్వస్టేషన్‌లో రైలు ఎక్కించి అభినందనలు తెలిపారు. శిక్షణకు ఎంపికైనందుకు డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్, ఎంఈఓలు సుబ్బ రామిరెడ్డి, రాజేంద్రప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పక్కిరిసాహెబ్, ఆంజనేయులు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

# కనిపిస్తే.. కబ్జా..!

**: గ్రామ కంఠం స్థలంపై కన్నేసిన నాయకులు.**

**ఆదోని ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కొందరు నాయకులు ప్రభుత్వ స్థలం గ్రామ కంఠస్థలం ఉంటే చాలు కబ్జా చేసేద్దాం అన్న కోణంలో కొందరు నాయకులు ఖాళీ స్థలలపై కన్నేసి ఆ స్థలాలను స్వాధీన పరచుకునేందుకు ముందుగా స్థలంలో కట్టెలు లేక గరుసువేసి ఇది మా స్థలమని కబ్జా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటారు. ఇదే కోణంలో మండల పరిధిలోని బలదూర్ గ్రామపంచాయతీలో గ్రామ కంఠంలో ఉన్న దాదాపు 40 సెంట్లు స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ఆ స్థలాలలో గ్రావెల్ వేసి ఇది మా స్థలం అని చెప్పుకొచ్చారు. తీరా గ్రామస్తులు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మా దగ్గర పట్టాలు ఉన్నాయంటూ అధికారుల సైతం బురిడీ కొట్టించారు. అధికారులు పూర్తిస్థాయిలో పట్టాలను పరిశీలించగా ఈ ఫేక్ పట్టాలని అధికారులు తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇదే విషయమై పంచాయతీ కార్యదర్శి వాళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలను చూపించాలని కోరగా అదిగో ఇదిగో అంటూ కాలక్షేపం చేశారు దీంతో అధికారులు ముందడుగు వేసి మీ దగ్గర ఉన్న పట్టాలు చూపించిన తర్వాతే పనులు చేయించాలని పంచాయతీ కార్యదర్శి రవికుమార్ రెడ్డి పనులను నిలిపివేశారు.

గ్రామస్ కంఠం స్థలం కబ్జా విషమై ప్రభాతవార్త పంచాయతీ కార్యదర్శి రవికుమార్ రెడ్డిని వివరణ కోరగా స్థలాలకు సంబంధించి వారి దగ్గర పట్టాలుంటే తమకు జిరాక్సు ఇవ్వాలని తెలుపమన్నారు.

# సమస్యలు విన్నవించుకోవాలంటే.. ఇబ్బందులు పడాల్సిందే..!

**ఆదోని ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** డివిజన్ కేంద్రమైన ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహిస్తారు పిజిఆర్ఎస్ లో వారి సమస్యలను అర్జీ రూపంలో సమస్యలను సమర్పించుకుంటే డివిజన్ హెడ్ క్వార్టర్ కావడంతో అధిక సంఖ్యలో అర్జీదారులు అర్జీ సమర్పించుకునేందుకు వస్తారు ఇక్కడ అర్జీలను సమర్పించుకొంటే సమస్యలు పరిష్కారం అవుతాయని సబ్ కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం ఫిర్యాదుదారులు పరుగులు పెడతారు. వారి సమస్య పరిష్కారం సంగతి తర్వాత కానీ... ముందు వారి సమస్య విన్నవించుకోవాలంటే ఎండలో పడిగాపులు కాయాల్సిందే అందుకు నిదర్శనం సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారులు ఎండలో నిలవలేక తలపై గుడ్డ వేసుకొని అర్జీ సమర్పించేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయం బయట క్యూ లైన్ లో పడిగాపులు కాశారు. కొందరు వృద్ధులైతే చేసేదేం లేక అర్జీదారులంతా అయిపోయేంతవరకు వేచి చూసి చివరకు కొందరు వెను తిరగాల్సిన దుస్థితి. అసలే వేసవికాలం ఒకవైపు ఎండలు దంచి కొడుతుంటే అర్జీదారులు మాత్రం ఎండలను సైతం లెక్కచేయకుండా వారి అర్జీలను సమర్పించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందన్న ధ్యేయంతో ఎండల సైతం లెక్కచేయకుండా కూర్చుని తమ అర్జీలను సమర్పించుకున్న వైనం. అర్జీదారులకు కూపన్ల మాదిరిగా నెంబర్లను సమర్పిస్తే వెయిటింగ్ హాల్లో కూర్చొని సీరియల్ నెంబర్ ప్రకారంగా అర్జీదారులు వెళ్లొచ్చని ఆ కోణంలో అధికారులు ఎందుకు ఆలోచించడం లేదని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు

# అగ్గిదేవుడా.. ఎంతపని చేశావయ్య

**- అగ్ని ప్రమాదంతో 6 గెదేలు మృతి**
**- విషమస్థితిలో మరో 4 గెదేలు**
**- లబోదిబోమంటున్న పాడి రైతు**

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** మండల పరిధిలోని చిన్నదేవులాపురం గ్రామంలో ఒక పాడిరైతు కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈప్రమాదంలో దాదాపు 5 నుండి 8 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లడంతో ఆ కుటుంబం కన్నీటిపర్యంతం అవుతుంది. వివరాల్లోకి వెళ్లితే చిన్నదేవులాపురం గ్రామానికి చెందిన షెక్ బాష అనే పాడిరైతుకు చెందిన పశువుల పాక ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరగడంతో అందులో 6 గెదేలు సజీవదహనం కాగ మరో నాలుగు గెదేలు నేడో, రేపో మరణించి స్థితిలో ఉన్నాయి. మరిన్నికొన్ని గెదేలు, దూడలు స్వల్పగాయాలతో అల్లాడుతున్నాయి. గతంలో ఒక వ్యాపారసు ్థడికి ధాన్యం అమ్ముకొని రూ.20 లక్షలు మోసపోయారు. ప్రమాదం నుండి కోలుకోకుండానే ఈప్రమాదం జరగడంతో ఆ కుటుంబంలో విషాధచాయలు అలుముకున్నాయి. అగ్గిదేవుడా ఎంతపనిచేశావయ్య అంటూ ఆ కుటుంబం పెడుతున్న కన్నీరుచూసి గ్రామస్థులు కంటతడి పెట్టుకున్నారు. ఎలాగైనా ప్రభుత ్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విన్నవించుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న పశుసంవర్ధకశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, అనుషా వారి సిబ్బంది ప్రమాదం నుండి బయటపడిన పశువులకు చికిత్స చేశారు. అలాగే కెసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు

రామలింగారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ లాయర్ కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాద విషయాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఆ కుటుంబానికి హామి ఇచ్చారు. ఎన్నోరోజులుగా అపురూపంగా చూసుకుంటున్న తమ పాడి పశువులు అగ్నికి అహుతి కావడం చూసి గ్రామం మొత్తం కన్నీరు పెట్టుకున్నారు.

# అరికేర గురుకుల పాఠశాలలో విద్యార్థిపై జరిగిన దాడిపై విచారణ

**- సి.ఢభ్యూ.ఓ. శారద విచారణ**

**కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేర గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిపై తోటి విద్యార్థులు జరిపిన దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద సోమవారం పాఠశాలను సంధర్శించి సమగ్ర విచారణ చేపట్టారు. పాఠశాలలోని 8వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు అదే తరగతి చదువుతున్న మరో విద్యార్తిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో విద్యార్థులందరూ నిద్రిస్తున్న వేళ ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పక్కనే ఉన్న మరో విద్యార్థి గమనించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గాయ పడిన బాధితుడిని వెంటనే ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.**

**ఆలూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**

**క్షేత్రస్థాయిలో విచారణ:** సి.ఢభ్యూ.ఓ. శారద పాఠశాలలోని 8వ తరగతి ఏ.బి.సెక్షన్ల విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి వివరాలు సేకరించారు. ఘటన జరిగిన తీరును దానికి దారి తీసిన పరిస్థితులను విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.

**పాఠశాలలో భద్రతా లోపాలు.. అధికారుల అసహనం :** విచారణ సంధర్భంగా పాఠశాలలో నెలకొన్న ధుర్భర పరిస్థితులపై సి.ఢభ్యూ.ఓ. శారద తీవ్ర అసహనం వ్యక్తం చేసి లోపాలపై ఆరా తీశారు.

మౌలిక సదుపాయాల కొరత : తరగతి గదులు, వసతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు లేక పోవడంపై హెడ్‌మాస్టర్ ను నిలదీశారు. రాత్రివేళ చీకటిగా ఉండడం వలన ఇలాంటి దాడులు జరుగు తున్నాయని మండిపడ్డారు. తక్షణమే విధ్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

**నిఘా వైఫల్యం :** పాఠశాలలో వాచ్‌మెన్ లేక పోవడం, సరైన పర్యవేక్షణ లేక విద్యార్థుల భద్రత గాలిలో దీపంగా మారిందని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

**కలెక్టర్‌కు నివేదిక :** ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని ఆమె విలేకర్లకు తెలిపారు. భాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భవిషత్తులో ఇలాంటి ఘటనలు పునారవృతం కాకుండా కఠిన నిభంధనలు అమలు చేస్తామని ఆమె తెలిపారు. గురుకులాల్లో తమ పిల్లలకు భద్రత కల్పించాలని తల్లిదండ్రులు అధికారులను కోరారు.

## దిగువలో సింహావాహనంపై శ్రీజ్వాలా నరసింహుడు

**– ఎగువలో సూర్యప్రభ వాహనంపై**

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్తః** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీరంగనాథ యతేంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు దిగువ అహోబిలంలో ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన శ్రీజ్వాలా నరసింహాస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి అభిషేకం చేసి సాయంత్రం బైరి పూజ నిర్వహించారు. రాత్రి సింహావాహనంపై జ్వాలా నరసింహాస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే ఎగువ అహోబిలంలో సూర్యప్రభ వాహనంపై స్వామి దర్శనమిచ్చారు.

## ప్రారంభోత్సవం జరిగిందీ.. కానీ

**: ఖర్చు వివరాలు ఎక్కడ ?**

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్తః** కోర్టు వివాదం ముగిసిన తర్వాత కర్నూలు మార్కెట్ యార్డ్ కొత్త గేటు ప్రారంభం – శిలాఫలకంపై అంచనా వ్యయం లేకపోవడంపై ఆశ్చర్యం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందు భాగంలో ఉన్న ఒక గేటు కొన్ని సంవత్సరాలుగా కోర్టు వివాదంలో ఉండగా, ఇటీవల ఆ సమస్య మార్కెట్ కమిటీకి అనుకూలంగా పరిష్కారమైంది. దీంతో రైతులు, వినియోగదారుల రాకపోకలకు సౌలభ్యం కల్పించేందుకు కొత్తగా గేటును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి, చైర్మన్ గోల్కొండ అజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, పాలకవర్గ సభ్యులు పాల్గొని కొత్త గేటుతో పాటు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గేటు ప్రారంభంతో రైతులు మరియు వ్యాపారులకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. అయితే, శిలాఫలకంపై పనుల అంచనా వ్యయం వివరాలు ముద్రించకపోవడం అక్కడున్న వారిలో ఆశ్చర్యాన్ని కలిగించింది. సాధారణంగా ప్రభుత్వ పనుల శిలాఫలకంపై వివరాలతో పాటు అంచనా ఖర్చు కూడా ప్రస్తావించాల్సి ఉండగా, ఈ వివరాలు లేకపోవడం సందేహాలు వ్యక్తమయ్యాయి. గేటు నిర్మాణానికి ఎంత వ్యయం అయిందనే అంశంపై స్పష్టత ఇవ్వాలని మార్కెట్ యార్డుకు వచ్చిన పలువురు కోరారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**– రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, జనసేన ఆలూరు ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్ప**

**దేవనకొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, జనసేన పార్టీ ఆలూరు తాలూకా ఇన్‌చార్జి వెంకప్ప పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన దేవనకొండలో బుడబుక్కల కాలనీలో, కొత్తపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తెర్నెకల్ వెంకప్ప మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో దేవనకొండ, కొత్తపేట, కుంకనూరు, తెర్నెకల్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు మొదలవుతున్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి జనసేన పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, డివిజనల్ ఇంజనీర్ మనోహర్, ఏఈ ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదరి ్శ రాముడు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ సరోజ, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ స్పంపంచ్‌బి.ఉచ్చీరప్ప, సర్పంచ్ భర్త యం.బండ్లయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష్, మల్లయ్య, కూటమి నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయలు, శాంతికుమార్, కిరణ్, వీరేష్, నందు, పెద్దయ్య, లక్ష్మన్న, బాలు పాల్గొన్నారు.

## ఎందోమెంట్స్ శాఖ జారీ.. పాలకమండలి ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు

**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎందోమెంట్స్ శాఖ నుండి జారీ చేసినజీ.వో. ఆర్ .టి నంబర్ 295, 23 ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఈరన్న స్వామి వర్ల దేవస్థానం, ఉరుకుంద కౌతాళం మండలం కర్నూల్ జిల్లా కోసం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసిన ఆర్డర్ ట్రస్ట్ బోర్డు సభ్యులు 1 టీజీ పాండురంగ సెట్టి 2.దొడ్డయ్యగారి అయ్య ప్పచిన్న రంగస్వామి సుగాలి అన్నపూ ర్ణమేకల కృష్ణవేణి టి.సుధామణి గుమ్మరాల సుధాకర్ కరణం శ్రీనివాసరావు ఉప్పర వర లక్ష్మి చిలుకురు పూ జఎడిగ పల్లవి జిలకర సావిత్రి డి.వెంకటేష్ ఈ 13 మందిని రాష్ట్ర ప్రభుత్వం పాలకమండలి ట్రస్ట్ సభ్యులుగా తీసుకున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు.